RNI NO: APTEL/26/A5325

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ | సంపుటి : 01 | సంచిక : 67 | ఎడిటర్ : నీలి రాముసుబ్బయ్య | పేజీలు : 4 | వెల రూ.2 | మంగళవారం -25 - ఆగష్టు - 2026

published From : Chittoor circulated by YSR Kadapa I Anatapuram I Kurnool I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana



## 3 లక్షల మంది రష్యా కొత్త సైనికులు.. యుద్ధంలో రష్యా భారీ సన్నాహాలు: జెలెన్స్కీ

రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్న ఉక్రెయిన్ – రష్యా యుద్ధం

తమపై విరుచుకుపడేందుకు రష్యా సన్నాహాలు చేస్తోందని ఆరోపణ

ఆయుధ సంపత్తిని భారీగా పెంచుకుంటోందని విమర్శ

## పాక్ ఆర్మీ చీఫ్‌పై మౌలానా ఫైర్.. 1971 ఓటమిని గుర్తుచేస్తూ తీవ్ర విమర్శలు



- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై జేయూఐఎఫ్ నేత ఫజ్లుర్ రెహ్మాన్ ఆగ్రహం
- 1971 యుద్ధ ఓటమిని ప్రస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితులపై హెచ్చరిక
- నిరంతర అణచివేత కొత్త భౌగోళిక సరిహద్దులకు దారితీస్తుందని వ్యాఖ్య
- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే సైన్యం సంబరాలు చేసుకోవడం సరికాదన్న మౌలానా

# 2027 సంక్రాంతి నుంచి ‘అన్నపూర్ణి సూపర్ సిక్స్’ అమలు

విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు.. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

- ఏడాదికి 3 ఉచిత ఎల్పీజీ సిలిండర్లు అందించనున్న తమిళనాడు ప్రభుత్వం
- రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు పథకం వర్తింపు
- మహిళలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం
- ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన విజయ్



తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. ఏడాదికి మూడు మిగతా 2 లో



## శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా: విజయసాయిరెడ్డి

పార్టీ పేరు, జెండా, విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన విజయసాయిరెడ్డి

విజయవాడ వేదికగా పూర్తి వివరాలను వెల్లడిస్తానన్న విజయసాయి


ప్రజల గొంతుక వినిపించేందుకు ప్రతిపక్ష హోదా అక్కర్లేదని వ్యాఖ్య

## రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..

# గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

### సీడ్ ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు

- ★ దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గోర్మే సంస్థ
- ★ 11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గోర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం
- ★ రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం
- ★ ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు
- ★ చింతలపూడి పథకం పూర్తి చేసి నూజివీడు రూపురేఖలు మారుస్తామని హామీ



అమరావతి: వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన ‘గోర్మే పాప్‌కార్నికా’ సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. మిగతా 2 లో

## చంద్రబాబు నిజమైన జాతీయవాది..

# అభివృద్ధిని ఆటంకపరచరు

### రైతులే దేశానికి వెన్నెముక అని స్పష్టం చేసిన రాధాకృష్ణన్

- ఉపరాష్ట్రపతి ప్రశంసలు
- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రశంసలు
- రాష్ట్ర ప్రగతిని కాంక్షించే జాతీయవాది అంటూ కితాబు
- ముసునూరులో నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తన రకాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి
- ఒక రైతు విజయాన్ని ఉదాహరణగా చూపుతూ తన అనుభవాన్ని పంచుకున్న వైనం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక నిజమైన జాతీయవాది అని, అదే సమయంలో రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కొనియాడారు. మిగతా 2 లో



## కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు.. గాలింపు ముమ్మరం చేయాలన్న పవన్ కల్యాణ్

కాకినాడ బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతు

ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ

ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన మరో ఇద్దరు యువకులు

## 22ఏ బాధితులకు న్యాయం చేసి తీరుతాం..

### భయపడాల్సిన అవసరం లేదు వాళ్లకు డబ్బులు వాపస్

- అబద్ధాలతో ప్రతిపక్షం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంది
- ప్లాట్ల బుకింగ్ కోసం డబ్బులు చెల్లించిన వారికి నగదు వెనక్కి ఇస్తాం
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు పనిచేయడం లేదని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది
- క్యూర్ ప్రాంతంలోని రైతుల సమస్యలను చర్చించాం



హైదరాబాద్: ప్రస్తుతం హైదరాబాద్ కోర్‌లో 22ఏ అంశం ఎంతో జఠిలంగా మారిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. 22ఏ బాధితులకు ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో న్యాయం చేసి తీరుతుందన్నారు. హైదరాబాద్‌లో (సోమవారం) ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అబద్ధాలతో ప్రతిపక్షం ప్రజలను ఇబ్బందులకు మిగతా 2 లో

# ‘నా అమెరికా పర్యటన రద్దు.. తెలంగాణ ప్రజలకే అవమానం’

### విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం సరైనది కాదు

- ‘వికసిత్ భారత్’ ప్రణాళికలో భాగంగానే మేము ‘తెలంగాణ రైజింగ్ 2047’ను ప్రకటించాం
- విద్యా, క్రీడా రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటనను తలపెట్టాం
- నా పర్యటనను అడ్డుకోవడం అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్ని అవమానించడమే



హైదరాబాద్: గుజరాత్ ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. నా పర్యటనకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై ఆయన సోమవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా నా విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం మిగతా 2 లో

## రేవంత్‌తో భట్టి అత్యవసర భేటీ.. కొండా సురేఖ అంశంపైనే ప్రధాన చర్చ?

- రేవంత్‌రెడ్డితో భట్టి విక్రమార్క అత్యవసర భేటీ
- కొండా సురేఖ వ్యాఖ్యలపై ప్రధానంగా చర్చ
- వివాదాల ప్రభావంపై నేతల సమీక్ష
- తదుపరి చర్యలపై సమాలోచనలు
- పాలన, శాఖల పనితీరుపైనా చర్చ



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో వరుస పరిణామాల వేళ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మిగతా 2 లో




## కాంగ్రెస్‌కు కొండా ఫ్యామిలీ షాక్?.. జనసేన గూటికి సుస్మిత?

జనసేనలో చేరనున్నట్టు కొండా సుస్మితపై ప్రచారం

కాంగ్రెస్ అధిష్ఠానంపై అసంతృప్తితో ఉన్న సుస్మిత

పరకాల టిక్కెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ అని ప్రకటన

తెలంగాణలో విస్తరణపై జనసేన దృష్టి.. చర్చలు నిజమేనా?

# న్యాయ సేవా సంస్థల సిబ్బందికి మిశ్రమ విధానంలో శిక్షణ

## పరిపాలన, అంకీయ సాంకేతికత, న్యాయ సేవలపై సిబ్బందికి అవగాహన

## ఈ-కార్యాలయ వ్యవస్థ, అంకీయ దస్త్రాల నిర్వహణ, నివేదికల తయారీపై ప్రత్యేక శిక్షణ




కర్నూలు, ఆగస్టు 24: మహి న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీల వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో న్యాయ సేవా సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి మిశ్రమ విధానంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం కర్నూలు న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవా సంస్థ, మండల న్యాయ సేవా కమిటీలు, శాశ్వత లోక్ అదాలత్, న్యాయ సహాయ రక్షణ న్యాయవాది వ్యవస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి పరిపాలన, అంకీయ సాంకేతికత, న్యాయ సేవలకు సంబంధించిన అంశాలపై శిక్షణ అందించారు. కార్యాలయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించేందుకు అవసరమైన పలు ముఖ్యమైన అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈ-కార్యాలయ వ్యవస్థ, అంకీయ దస్త్రాల నిర్వహణ, కేసుల నమోదు, సమాచార నిర్వహణ, అంతర్జాల ఫిర్యాదుల పరిష్కార విధానాలు, సంబంధిత సమాచారాన్ని సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలను వివరించారు.



కార్యాలయాల్లో దస్త్రాలను అంకీయ విధానంలో క్రమబద్ధంగా నిర్వహించడం, దస్త్రాల కదలికను పర్యవేక్షించడం, సమాచార భద్రతను పాటించడం, పెండింగ్‌లో ఉన్న అంశాలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. అలాగే నెలవారీ, త్రైమాసిక, వార్షిక నివేదికలను నిర్దేశిత నమూనాల్లో, నిర్ణీత గడువులో, ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. నివేదికల తయారీలో గణాంకాల ఖచ్చితత్వం, రికార్డుల ఆధారంగా సమాచారాన్ని నమోదు చేయడం, సమయపాలన ప్రాముఖ్యతను వివరించారు. సిబ్బంది సేవా రిజిస్టర్లను నిబంధనల ప్రకారం నిర్వహించడం, సేవకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించడం, అవసరమైన రికార్డులను సక్రమంగా భద్రపరచడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఆర్థిక నిర్వహణకు సంబంధించి నిధుల వినియోగం, బడ్జెట్ తయారీ, కొనుగోలు ప్రక్రియలు, ఆర్థిక జవాబుదారీతనం, వస్తు సేవల పన్ను, మూలం వద్ద పన్ను కోత, చట్టబద్ధమైన పన్ను నివేదికల దాఖలు వంటి అంశాలపై శిక్షణ అందించారు. ప్రభుత్వ నిధులను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సమాచార హక్కు చట్టం, రికార్డుల నిర్వహణ, రికార్డుల సంరక్షణ, సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించే విధానంపై కూడా వివరించారు. కార్యాలయ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడం ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వెబ్ వేదిక వినియోగం, అందులో అవసరమైన సమాచారాన్ని సమయానుకూలంగా నమోదు చేయడం, సమాచారాన్ని సక్రమంగా నవీకరించడం, న్యాయ సేవలకు సంబంధించిన కార్యకలాపాలను అంతర్జాలంలో సమర్థవంతంగా పర్యవేక్షించడం వంటి అంశాలపై సిబ్బందికి ప్రాయోగిక అవగాహన కల్పించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన న్యాయ సేవలు అందించడంలో ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

## కడపలో సోలార్ పీవీ ఇన్‌స్టలేషన్ శిక్షణ..

## ఇతర జిల్లాల్లో వివిధ రంగాల్లో శిక్షణ

కడప జిల్లా మహి న్యూస్, ఆగస్టు 24: ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కడప, అన్నమయ్య జిల్లాల ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సేవా సహకార సంఘం వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

### కడపలో సోలార్ పీవీ ఇన్‌స్టలేషన్ శిక్షణ

వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులకు కడపలో సోలార్ పీవీ ఇన్‌స్టలేషన్ విభాగంలో ఉచిత శిక్షణ అందించనున్నారు. ఇందుకు 12వ తరగతి, ఐటీఐ లేదా డిప్లొమా ఉత్తీర్ణులైన వారు అర్హులు.

### వివిధ జిల్లాల్లో ఇతర శిక్షణలు

1. శ్రీకాకుళం - అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ - 10వ తరగతి / ఐటీఐ
2. విశాఖపట్నం - సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ - 12వ తరగతి
3. కాకినాడ - ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ సాంకేతిక నిపుణుడు -- 12వ తరగతి
4. నెల్లూరు - అసిస్టెంట్ టెక్నీషియన్ (కంప్యూటర్, పెరిఫెరల్స్) - 10వ తరగతి
5. విజయవాడ - సర్వీస్ టెక్నీషియన్ / గృహోపకరణాల మల్టీ స్కిల్ టెక్నీషియన్ - 10వ తరగతి
6. ఒంగోలు - మొబైల్ ఫోన్ హార్డ్‌వేర్ రిపేర్ టెక్నీషియన్ - 10వ తరగతి
7. అనంతపురం - కిసాన్ డ్రోన్ ఆపరేటర్ - 12వ తరగతి
8. కడప - సోలార్ పీవీ ఇన్‌స్టలేషన్ - 12వ తరగతి / ఐటీఐ / డిప్లొమా

### ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

అర్హత కలిగిన ఆసక్తి గల ఎస్సీ యువతీ యువకులు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సేవా సహకార సంఘం వెబ్‌సైట్ ఖజూంఎఖశీతీ-జూశీతీఅశీ.ఖజూ.స్త్రశీఙ.అఅ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వెబ్‌సైట్‌లో స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ఎంచుకుని, తమ పూర్తి వివరాలను నమోదు చేసి, సంబంధిత కోర్సును ఎంపిక చేసుకున్న అనంతరం దరఖాస్తును చివరిగా సమర్పించాలి. దరఖాస్తు పూర్తయిన తర్వాత వివరాలు ఎస్సీ కార్పొరేషన్‌కు చేరుతాయి. అనంతరం శిక్షణకు సంబంధించిన వివరాలు, శిక్షణ తేదీలను ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది అర్హులైన అభ్యర్థులకు ఫోన్ ద్వారా తెలియజేస్తారు. ఉచిత నైపుణ్య శిక్షణ అవకాశాన్ని అర్హులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని శిక్షణ పొంది భవిష్యత్తులో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పొందాలని అధికారులు కోరారు.

**మరిన్ని వివరాలకు:**

9440957271, 7075832439

# పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను నిర్దేశిత సమయంలో, నాణ్యతతో పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మహి న్యూస్ ఆగస్టు 24 : ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారం నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంపొందించేలా ఉండాలని జిల్లా కలెక్టర్






డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి, వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో పెండెన్సీ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అలా పరిష్కరించి నప్పుడే ప్రజల్లో అర్జీల పరిష్కారం పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. జాప్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ.. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీ తిరిగి ఓపెన్ కాకుండా సంబంధిత అధికారి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. సంబంధిత అధికారి, ఫిర్యాదు దారులకు సరైన విధంగా స్పష్టంగా సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు రంగస్వామి, జాన్ ఇర్విన్, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, డ్వామా పిడి ఆదిశేషా రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు తదతరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి బాధ్యులైన డీడీని సస్పెండ్ చేయాలి

## కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..

## పెన్నార్ భవన్ వద్ద విద్యార్థి, ప్రజా సంఘాల ధర్నా



అనంతపురం, మహి న్యూస్ ఆగస్టు 24: అనంతపురం జిల్లా సెట్టూరు మండలంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో గోడ కూలి 8వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ మృతి చెందడం, మరో విద్యార్థి తేజ తీవ్రంగా గాయపడిన ఘటనపై విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో కనీస సదుపాయాలు లేకపోవడం, భవన నిర్మాణం, మరమ్మతుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపమే ఘటనకు కారణమని ఆరోపిస్తూ సోమవారం అనంతపురం నగరంలోని పెన్నార్ భవన్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి మృతికి బాధ్యత వహిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అభివృద్ధి అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వార్డెన్‌పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టల్ భవన మరమ్మతుల కోసం కేటాయించిన రూ.10 లక్షల నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని మధు ప్రసాద్ డిమాండ్ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకం పనులు చేపట్టినట్లు ఆరోపించారు. మరమ్మతుల్లో నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడంతో పాటు, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు కోరారు. ప్రమాదకర స్థితిలో ఉన్న హాస్టల్ భవనాలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. గోడ కూలిన ఘటనలో మృతి చెందిన విద్యార్థి హర్షవర్ధన్ కుటుంబానికి ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించాలని, తీవ్రంగా గాయపడిన విద్యార్థి తేజకు మెరుగైన వైద్యం పూర్తిగా ఉచితంగా అందించాలని కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో ఇకపై నిర్లక్ష్యాన్ని సహించేది లేదని నాయకులు స్పష్టం చేశారు. హాస్టళ్లలో మౌలిక వసతులు, భవనాల భద్రత, నిధుల వినియోగంపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకుడు కేపీ నారా, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ గూళ్యం నాగభూషణం, అప్ప జిల్లా అధ్యక్షుడు మద్దెలచెరువు వెంకీ, ఎస్సీ, ఎస్టీ వేదిక సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మద్దెలచెరువు ప్రకాష్, ఎమ్మార్పీఎస్ పుల్లప్ప, ములుగునూరు రామాంజనేయులు, అనిల్, మల్లేశు, నగేష్, ఆనంద్ తదితర విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామస్థులకు న్యాయ సేవలు, కమ్యూనిటీ మీడియేషన్‌పై అవగాహన

## చిలంకూరులో న్యాయ అవగాహన కార్యక్రమం



కడప జిల్లా, మహి న్యూస్ ఆగస్టు24: ఎర్రగుంట్ల మండలం చిలంకూరు గ్రామంలో సామాజిక మధ్యవర్తిత్వం, నల్సా న్యాయ సేవల పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. రామ గోపాల్ సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప కార్యదర్శి-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు న్యాయ సేవలు, ఉచిత న్యాయ సహాయం, వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవల కమిటీల ద్వారా



అందుతున్న న్యాయ సేవలు, అర్హులైన పేదలు, బలహీన వర్గాలు ఉచిత న్యాయ సహాయం పొందే విధానం, ఎక్కడ సంప్రదించాలి, అర్హతలు ఏమిటి అనే అంశాలను ప్రజలకు వివరించారు. గ్రామస్థాయిలో చిన్నచిన్న వివాదాలను పరస్పర అంగీకారంతో, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడంలో సామాజిక మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కోర్టు కేసుల వల్ల సమయం, డబ్బు వృథా కాకుండా వివాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునేందుకు కమ్యూనిటీ మీడియేషన్‌ను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే నల్సా ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ న్యాయ సేవల పథకాలు, ఉచిత న్యాయ సేవలు, జాతీయ లోక్ అదాలత్, శాశ్వత లోక్ అదాలత్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వ్యవస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "న్యాయం ప్రతి ఒక్కరి హక్కు -- న్యాయ సేవలు ప్రతి గ్రామానికి" అనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు, న్యాయ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయ సహాయం అవసరమైన వారు 15100 న్యాయ సేవల సహాయవాణికి ఫోన్ చేయవచ్చని, సమస్యలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మధ్యవర్తి న్యాయవాదులు సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, గురువయ్య, కమలాపురం బార్ సెక్రటరీ కొండా రెడ్డి, న్యాయవాదులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, కమలాపురం మండల న్యాయ సేవల కమిటీ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శిథిల స్థితిలో ఉన్న భవనంపై 60 అడుగుల సెల్ టవర్

## గ్రీన్ కాలనీల్లో రేడియేషన్ ముప్పుపై ఆందోళన



సైనికపురి మహిన్యూస్ ఆగష్టు 24: మహానగరంలో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని సైనికపురి వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం 40 గజాల స్థలంలోనే బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం, మురుగు కాలువలు, నాళాలు, చెరువులు, కుంటలు, వంకలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేని సెల్ టవర్లు, వాణిజ్య ప్రకటనల హోర్డింగులు, ప్లాస్టిక్ బ్యానర్లు, రహదారులకు అడ్డంగా ఏర్పాటు చేస్తున్న కటౌట్లపై మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. సైనికపురిలోని సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో సుమారు 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సెల్ టవర్ విషయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. దాదాపు 35 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భవనంపై సుమారు 60 అడుగుల ఎత్తైన సెల్ టవర్‌ను ఏర్పాటు చేయడంతో భవనం భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. టవర్, దాని పరికరాల బరువు పాత భవనంపై అదనపు భారాన్ని మోపుతోందని, భవనం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో పలుమార్లు జీహెచ్ఎంసీ కాప్రా కార్యాలయానికి ఫిర్యాదు చేసినా తగిన చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ సెల్ టవర్‌కు అవసరమైన అన్ని అనుమతులు లేవు. మొదట ఒకే సర్వీస్ ప్రొవైడర్ కోసం అనుమతి తీసుకుని, అనంతరం మరిన్ని సర్వీస్ ప్రొవైడర్లకు అనుకూలంగా టవర్‌ను అప్‌గ్రేడ్ చేసినట్లు వారు చెబుతున్నారు. మల్టిపుల్ సర్వీస్ ప్రొవైడర్, అంటే ఒకే టవర్‌ను పలువురు టెలికాం సంస్థలు ఉపయోగించే విధానం, అమలు చేసే ముందు సంబంధిత నిబంధనలు, అనుమతులు పాటించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. టవర్‌కు సంబంధించిన రేడియేషన్, అంటే రేడియో తరంగాల రూపంలో వెలువడే విద్యుదయస్కాంత శక్తి, విషయంలోనూ స్థానికుల్లో ఆందోళన నెలకొంది. సెల్ టవర్ల నుంచి వెలువడే రేడియో తరంగాలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయన్న భయాలు ప్రజల్లో ఉన్నాయని వారు తెలిపారు. అయితే ఇటువంటి ఆరోగ్య ప్రభావాలకు సంబంధించి శాస్త్రీయంగా నిర్ధారిత ఆధారాల ఆధారంగానే అధికారులు, నిపుణులు నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. పాత, బలహీనమైన భవనాలపై భారీ సెల్ టవర్లు ఏర్పాటు చేయడం మాత్రం ప్రజల భద్రతకు సంబంధించిన అంశమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. భవనం నిర్మాణపరమైన భద్రత, అంటే అదనపు బరువును భరించే సామర్థ్యం, నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో అధికారులు తక్షణమే పరిశీలించాలని కోరుతున్నారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన టవర్లపై సమగ్ర విచారణ జరిపి, అవసరమైతే వాటిని తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే ప్రమాదాన్ని గుర్తించి నివారించడం ప్రభుత్వ, మున్సిపల్ అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. సైనికపురి వంటి పచ్చని నివాస ప్రాంతాల్లో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పాత భవనాలపై ఏర్పాటు చేసిన భారీ సెల్ టవర్లను సాంకేతికంగా పరిశీలించాలని ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ గౌరవ అధ్యక్షుడు శ్రీ నాగేశ్వరరావు, అధ్యక్షుడు డా. ఎం. సురేష్ బాబు, కాలనీ వాసులు మనోహరరావు, డా. ఆశాదేవి, నిషా రాథోడ్, డా. అఖిల మిత్ర, సృజన, డా. సంఘమిత్ర తదితరులు అధికారులను కోరారు. "ప్రమాదం జరిగిన తర్వాత బాధ్యత ఎవరిది అనే ప్రశ్న కంటే, ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ముఖ్యం. పాత భవనాలపై ఉన్న భారీ సెల్ టవర్ల భద్రతపై అధికారులు తక్షణమే సమగ్ర తనిఖీ నిర్వహించాలి" అని వారు విజ్ఞప్తి చేశారు.

# టీజీ కమ్యూనిటీ సభ్యుల పట్ల వివక్షకు తావులేదు..!

## సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్




**కడప, మహి న్యూస్ ఆగస్టు 24:** టీజీ కమ్యూనిటీ సభ్యుల పట్ల ఎలాంటి చిన్నచూపు, వివక్ష, అసమానత, అభద్రతా భావం ఉండకూడదని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ అన్నారు. సోమవారం కడపలోని నిర్మల హాస్పిటల్‌లో టీజీ కమ్యూనిటీ సభ్యుల కోసం మెగా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, జె.ఎం.జె. సంస్థ పలమనేరు, నిర్మల హాస్పిటల్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 100 మందికి హెచ్ఐవీ, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి, రక్తపోటు, రక్తంలో చక్కెర, ఆర్‌పీఆర్, ఆర్ఎఫ్‌టీ, ఎల్ఎఫ్‌టీ తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ టీజీ కమ్యూనిటీ సభ్యుల పట్ల వివక్ష, చిన్నచూపు ఉండకూడదన్నారు. వారికి ఎదురయ్యే న్యాయ, సామాజిక సమస్యల పరిష్కారానికి చట్టపరమైన రక్షణలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వారికి ఎదురయ్యే న్యాయ, సామాజిక సమస్యల పరిష్కారానికి హెచ్ఐవీ/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టం, 2017 అండగా ఉంటుందని తెలిపారు. క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని మహాభాగ్యంగా భావించి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టీజీ కమ్యూనిటీ సభ్యులు మంచి పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉన్న వైద్య పరీక్షలు, చికిత్సలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ హుస్సేన్, జిల్లా పర్యవేక్షకుడు పి.వి. ప్రసాద్, జిల్లా పర్యవేక్షకుడు పి.వి. ప్రసాద్, రచన దేశ్‌వాలి, సూర్య యాదవ్, రెడ్డమ్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

